# శ్రీ శివపంచాక్షరస్తోత్రమ్

నాగేంద్ర హారాయ త్రిలోచనాయ
భస్మాంగరాగాయ మహేశ్వరాయ
నిత్యాయ శుద్ధాయ దిగంబరాయ
తస్మై 'న' కారాయ నమశ్శివాయ.

నాగేంద్రుని హారముగా ధరించి, నేత్రత్రయముతో, బూడిదనేమైపూతగా
పూసుకొని, మహేశ్వరరూపముతో, నిత్యసత్యస్వరూపుడై,  దిగంబరుడై
విలసిల్లుచు  -ప్రకృతిగుణాతీతుడై, పంచాక్షరీ మహామంత్రమందలి
'న' కారవర్ణముచే చెప్పబడునట్టి యా పరమ శివునకు వందనము.

మందాకినీ సలిల చందన చర్చితాయ
నందీశ్వరప్రమథనాథ మహేశ్వరాయ
మందారముఖ్య బహుపుష్పసుపూజితాయ
తస్మై  'మ' కారాయ నమశ్శివాయ.

మందాకినీగంగాజలచందనముచే పూయబడిన మేనికలిగి, నందీశ్వర,
ప్రమాథాధిపులకు, ఏలికయైన, మందారవంటి ముఖ్యపుష్పములతో
చక్కగాపూజింపబడే - పంచాక్షరీ మహామంత్రమందలి 'మ' కారవర్ణముచే
చెప్పబడునట్టి యా పరమ శివునకు వందనము.

శివాయ గౌరీవదనారవింద
సూర్యాయ దక్షాధ్వర నాశనాయ
శ్రీనీలకంఠాయ వృషధ్వజాయ

తస్మై 'శి' కారాయ నమశ్శివాయ.

శుభప్రదమైన గౌరీవదనారవిందానికి సూర్యుడై, దక్షుని యజ్ఞమును నాశనమొనరించినవాడై, హాలాహల ధారణంతో నీలకంఠుడై, వృషభధ్వజుడై శోభిల్లుచూ, పంచాక్షరీ మహామంత్రమందలి 'మ' కారవర్ణ ముచే చెప్పబడునట్టియా పరమ శివునకు వందనము.

వసిష్ఠ కుంభోద్భవ గౌతమార్య
మునీంద్ర దేవార్చిత శేఖరాయ
చంద్రార్క వైశ్వానరలోచానాయ
తస్మై 'వ' కా రాయ నమశ్శివాయ.

వసిష్టుడు, అగస్త్యుడు, గౌతముడు మొదలైన ఆర్యమునిశ్రేష్టులచేత, దేవతలచేత, పూజింపబడే శేఖరుడు, చంద్ర - సూర్య - అగ్నులను నేత్రత్రయము కలవాడు. పంచాక్షరీ మహామంత్రమందలి 'మ' కారవర్ణము చే చెప్పబడునట్టి యా పరమ శివునకు వందనము.

యక్ష స్వరూపాయ జటాధరాయ
పినాక హస్తాయ సనాతనాయ
దివ్యాయ దేవాయ దిగంబరాయ
తస్మై 'య' కా రాయ నమశ్శివాయ.

యక్షస్వరూపముతో, జటాధరుడై , పినాకపాణియై, సనాతనుడై, దివ్యలోక మునుండువాడై, దిగంబరుడై, పంచాక్షరీ మహామంత్రమందలి 'మ' కార వర్ణముచే చెప్పబడునట్టి యా పరమ శివునకు వందనము.

పంచాక్షర మిదం పుణ్యం యఃపఠే చ్ఛివ సన్నిధౌ
శివలోక మవాప్నోతి శివేన సహ మోదతే.

పావనమైన ఈ పంచాక్షరస్తోత్రమెవరు శివసాన్నిధ్యంలో స్తుతిస్తారో, వారికి శివలోకప్రాప్తికలిగి, శివుని అనుగ్రహమును పొందుదురు.

ఇతి శ్రీ శంకారాచార్యకృత శివపంచాక్షరి స్తోత్రమ్.